ప్రజాశక్తి

బుధవారం 24 డిసెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఉగ్ర నరసింహారెడ్డి

7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో
టిడిపి విజయానికి కృషి

- సిఎం చంద్రబాబును కలిసిన ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించేలా క్షేత్రస్థాయిలో సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతామని పార్టీ నూతన పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడిగా నియామకమైన సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఉగ్రనరసింహారెడ్డి మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి.. కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీపై సంపూర్ణ విశ్వాసంతో పార్టీ శ్రేణులు, నాయకులతో సమన్వయం చేసుకుంటూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. పార్టీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సిఎంను కలిసిన వారిలో డీసీఎంఎస్ చైర్మన్ శ్యామలకాశిరెడ్డి, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, కనిగిరి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, కనిగిరి మండల పార్టీ అధ్యక్షులు కొండ కష్ణారెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు అచ్చాల రవి, ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఉన్నారు.

ఉపాధి హామీ
ఇక రాష్ట్ర కేటాయింపులపైనే.!

- ముందుగా 40 శాతం నిధులు చూపితేనేనట..
- జిల్లాలో ఏటా రూ.500 కోట్ల విలువైన పనులు
- ఇప్పటివరకూ రాష్ట్రం 10 శాతం వాటాగా రూ.25 కోట్లు
- ఇక నుంచి అదే స్థాయి పనులకు రూ.100 కోట్లు ఇవ్వాల్సిందే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఉపాధి హామీ చట్టంపై పార్టీల్లో చర్చ సాగుతోంది. కేంద్రం నూతనంగా తెచ్చిన మార్పులతో భవిష్యత్‌లో దీని అమలు ప్రశ్నార్థకమనే చర్చ అధికారుల్లోనూ చర్చ సాగుతోంది. నేతల మధ్య ఇదే వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. వామపక్షాలు నేరుగా ఆందోళనలు చేపట్టాయి. అయితే కూటమి పార్టీలు ఇంతవరకూ పెదవి విప్పలేదు. వైసిపి కూడా స్పష్టమైన వైఖరితో కనిపించడం లేదు. కేంద్రంపై మాట్లాడే పరిస్థితి పాలక పార్టీల్లో లేదంటే లేదు. ఈ పరిస్థితుల్లో ఈ చట్టం భవిష్యత్‌లో ఎలా ఉంటుందనేదీ ఆందోళనగానే మారింది. రాష్ట్రం నుంచి నూతనంగా కేంద్రం తెచ్చిన మార్పులను వ్యతిరేకించే పరిస్థితి ఉందా? లేదా? అనేదీ స్పష్టత లేదు. నూతన మార్పులతో రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు భరించాల్సి ఉంది. అంతేకాకుండా వీటిని ముందుగానే చూపాలి. కేటాయింపులు చేయాలనే షరతు కూడా ఉందని చెబుతున్నారు. దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం పెరగడమే కాకుండా ముందుగానే నిధులు కేటాయించాల్సి ఉంది. ప్రస్తుతం జిల్లాలో ఏటా రూ.500 కోట్లు విలువైన ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. ఇందులో లేబర్ కాంపోనెంట్, మెటీరియల్ కాంపోనెంట్ ఇలా రెండు రకాలుగా పనులు జరుగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వం మెటీరియల్ కాంపోనెంట్ కింద 10 శాతం నిధులు కేటాయిస్తోంది. ఇక నుంచి రాష్ట్రం 40 శాతం నిధులు కేటాయించాలి. జిల్లాలో మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.220 కోట్లు విలువైన పనులను చేపట్టారు. రాష్ట్రం ఈ పనులకు పది శాతం నిధులు అంటే రూ.25 కోట్లు ఇచ్చింది. ఇక నుంచీ ఈ తరహా పనులకు 40 శాతం నిధులు ఇవ్వాలి. అంటే ఇదే స్థాయిలో కొత్తగా చేపట్టే పనులకు రూ.100 కోట్లు ముందుగానే కేటాయింపులు చూపాలి. ప్రస్తుతం 10 శాతం నిధులు ఇవ్వడానికే నానా అవస్థలు పడుతోంది. ఆర్థిక పరిస్థితి బాగా లేదనే సాకులు చెబుతున్నారు. ఇప్పుడు కేంద్రం తన వాటాను తగ్గించి రాష్ట్రాలపై భారం పెంచింది. ప్రస్తుతం కూలీలకు వేతనాలు కూడా సకాలంలో ఇవ్వడం లేదు. సెప్టెంబరు నుంచీ కూలీలకు వేతనాలు ఇవ్వాల్సి ఉంది. ఇతర పనులకు బిల్లులూ రూ.70 కోట్ల వరకూ పెండింగులో ఉన్నాయి. వేతనాల కోసం కూలీలు అప్పుడప్పుడూ ▶ 3లో

'ప్రైవేటు'కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ▶ 5లో

మోడీ విధానాలను ప్రతిఘటించాలి

- మోడీ విధానాలను ప్రతిఘటించాలి..
- ఆర్థిక వ్యవస్థను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు..
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రకతి వనరులు, దేశ ప్రజల శ్రమ ద్వారా ఉత్పత్తి అవుతున్న సంపదనంతా కార్పొరేట్లకు ధారాదత్తం చేసే విధానాలు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోందని, ఈ విధానాలను ప్రతిఘటించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు పిలుపునిచ్చారు. సిఐటియు జాతీయ మహాసభలను పురస్కరించుకొని ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో కార్మిక, కర్షక ఐక్యతా సదస్సు గురువారం నిర్వహించారు. సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ దేశంలో కార్మిక, కర్షక సంఘాలు, దేశభక్తితో కూడిన ప్రజలు, ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న పోరాటాల ఫలితంగా ప్రభుత్వ రంగాన్ని ప్రకృతి వనరులను ఇప్పటివరకు కాపాడుకుంటూ వచ్చామని అన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 11 ఏళ్లకాలంలో ఒక్కొక్కటిగా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అడ్డగోలుగా అమ్మేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఉన్న పోర్టులు, విమానాశ్రయాలని గౌతమ్ అదానీ సంస్థలకు మోడీ కట్టబెట్టారని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో గుజరాత్, రాజస్థాన్ నుంచి ఢిల్లీ వరకు ప్రయాణించే రైల్వే మార్గాలు కొన్ని రైళ్లను, 100కు పైగా రైల్వే స్టేషన్లను ప్రైవేటుపరం చేశారని చెప్పారు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లో బీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అవకాశాలు కల్పించారని, ప్రజల జీవితాలకు కనీస భద్రత లేకుండా విదేశీ కంపెనీలకు అప్పజెప్పారని పేర్కొన్నారు. మన వ్యవసాయాన్ని సర్వనాశనం చేసే నల్ల చట్టాలు తెచ్చిన సందర్భంలో రైతులు, కూలీలు, కార్మికులు సంయుక్తంగా పోరాడారని గుర్తు చేశారు. ఆ పోరాటాలకు తలొగ్గి, తాత్కాలికంగా వెనక్కి తగ్గిన మోడీ ప్రభుత్వం అక్రమ పద్ధతుల్లో ఎన్నికల్లో గెలుస్తూ దేశంలో ఆధిపత్య స్థితిలోకి వచ్చి ఆ దుర్మార్గ చట్టాలను అక్రమంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ కూలీలకు గ్రామీణ పేదలకు ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, కార్పొరేట్లకు, భూస్వామ్య పెత్తందారులకు ఊడిగం చేసే చట్టాన్ని తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గ చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక కష్టజీవులంతా సమైక్య ఉద్యమాలు సాగించాలని పిలుపునిచ్చారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ కార్మిక వర్గం స్వాతంత్ర్యానికి పూర్వమే నడిపిన సమరశీల పోరాటాలు, రక్తాన్ని చిందించి నిర్వహించిన ఉద్యమాల ఫలితంగా వచ్చిన కార్మిక చట్టాలన్నింటినీ మోడీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని అన్నారు. చట్టాలన్నింటినీ మార్చి కోడ్లుగా బలహీనపరిచారని అన్నారు. 8 గంటల పని దినాన్ని, ఉద్యోగ భద్రతను, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను, మహిళలకు ఉన్న సౌకర్యాలు అన్నింటినీ బలహీనపరిచి కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విధానాలను ప్రతిఘటించేందుకు కార్మిక, కర్షక ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు ▶ 3లో

మహిళా కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి

రాష్ట్ర స్థాయి
మహిళా కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-పంగులూరు

యువత గ్రామీణ ప్రాంత క్రీడలను ఆడాలని, వాటి ప్రాధాన్యతను తెలుసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కొండమంజులూరు గ్రామంలో తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలను మంత్రి గొట్టిపాటి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గతంలో అనేక క్రీడలు ఉండేవని, వాటిని ప్రజలు బాగా ప్రోత్సహించే వారని అన్నారు. మానసిక ఉల్లాసానికి, శరీర ధారుడ్యానికి క్రీడలు ఎంతో అవసరం అని అన్నారు. తొలుత విజయనగరం- చిత్తూరు మధ్య పోటీలు జరిగాయి. ఈ పోటీలను మంత్రి గొట్టిపాటి ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమంలో చింతల సహదేవుడు, కొండమంజులూరు సొసైటీ అధ్యక్షులు బత్తుల వెంకట్రావు, బి.వెంకటేశ్వర్లు, బి.నాగేశ్వరరావు, సందిబాబు శరత్, కొలకూరు సుబ్బయ్య, కుక్కపల్లి ఏడుకొండలు, కెవి సుబ్బారావు, బి.ఓబుల్‌రెడ్డి, గుర్రం ఆదిశేకర్, జి.జగన్మోహన్‌రావు, కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోమటి ప్రసాద్, పోనాటి రామాంజనేయులు, రావుల సింగరకొండ, అల్లంనేని బ్రహ్మానందస్వామి పాల్గొన్నారు.

రహదారి మూసుకుపోతోంది..

ప్రజాశక్తి-పెద్దారవీడు

పిచ్చి చెట్లతో పెద్దారవీడు చెంచు కాలనీ రహదారి

మండల కేంద్రమైన పెద్దారవీడు గ్రామ పరిధిలో చెరువు కట్ట క్రింద భాగంలోని చెంచు కాలనీ రహదారి కంపచెట్లతో మూసుకు పోతోంది. చాలా కాలంగా ఆ రహదారిలో చెట్లు తొలగించక పోవడంతో దట్టంగా పెరిగాయి. రహదారికి ఇరువైపులా చిల్లకంప చెట్లు రహదారిలో సగానికి పైగా ఆక్రమించాయి. వాహనాల రాకపోకల సమయంలో మలుపుల వద్ద ఎదురుపడిన సమయంలో కంపచెట్లు దట్టంగా పెరగడంతో వాహన చోదకులకు కనిపించడంలేదు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కంపచెట్లు తొలగించాలని స్థానిక చెంచు గిరిజనులు కోరుతున్నారు.

వస్తువులు కల్తీమయం!

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలోని వ్యాపారులు రకరకాల వస్తువులను కల్తీ చేస్తున్నా... తనిఖీ చేయాల్సిన ఆహార భద్రత అధికారి ఉన్నట్లా, లేనట్లా అని వినియోగదారుల రక్షణ సంఘం సమితి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తహశీల్దారు ఎంవి కృష్ణారెడ్డి అధ్యతక్షన వినియోగదారుల హక్కుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు కెఎస్ఎస్ చౌదరి మాట్లాడుతూ ఆహార పదార్థాలు కల్తీ జరుగుతుంటే మీరేమి చేస్తున్నారని ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ప్రజలు ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎంవి కృష్ణారెడ్డి, వినియోగదారుల సంఘం సభ్యులు, వినియోగదారులు పాల్గొన్నారు.

పాస్టర్లకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-మార్కాపురం

'ఎన్ఎస్' (నాదెళ్ల సుబ్రమణ్యం) ఛారి టబుల్ ట్రస్ట్ ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా క్రిస్మస్ పండుగ సందర్భంగా పాస్టర్లకు దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ఎన్ఎస్ అగ్రికల్చర్ కళాశాల అధినేత నాదెళ్ల చంద్రమౌళి చేతుల మీదుగా స్థానిక ఎస్ఎస్ కార్యాలయంలో ఈ పంపిణీ మంగళవారం జరిగింది. వందమందికి పైగా పాస్టర్లు హాజరయ్యారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న చంద్రమౌళి

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 487/2025

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, కొమరోలు బ్రాంచి, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, కొమరోలు బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, కొమరోలు. .. వాది

వర్సస్

సూరె మరియమ్మ మరియు ఒకరు .. ప్రతివాదులు

టు,

1వ ప్రతివాది చిరునామా

సూరె మరియమ్మ భర్త ప్రసాద్,
రెడ్డిచర్ల గ్రామం, కొమరోలు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 30-12-25 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 30-12-2025

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం : 9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 485/2025

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, రాచర్ల బ్రాంచి, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, రాచర్ల బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, రాచర్ల. .. వాది

వర్సస్

శివరాత్రి శివ నాగేశ్వరయ్య మరియు ఒకరు ..ప్రతివాదులు

టు,

1వ ప్రతివాది చిరునామా

శివరాత్రి శివ నాగేశ్వరయ్య తండ్రి రోశయ్య,
రామాపురం గ్రామం మరియు పోస్టు,
రాచర్ల మండలం ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 30-12-25 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 30-12-2025

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం : 9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 35/2024

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు,
వైఎస్ఆర్ సర్కిల్ బ్రాంచి, గిద్దలూరు.
ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు,
వైఎస్ఆర్ సర్కిల్ బ్రాంచి, గిద్దలూరు.
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ గిద్దలూరు .. వాది

వర్సస్

దండెబోయిన ఆంజనేయులు మరియు ఒకరు ..ప్రతివాదులు

టు,

1వ ప్రతివాది చిరునామా

దండెబోయిన ఆంజనేయులు
తండ్రి వెంకటయ్య,రౌతుపల్లె గ్రామం,
రాజుపాలెం పోస్టు,కొమరోలు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 30-12-25 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 30-12-2025 ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం : 9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 529/2024

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గిద్దలూరు మెయిన్ బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి చీఫ్ మేనేజర్, గిద్దలూరు. .. వాది

వర్సస్

మాగంటి సురేష్ కుమార్ ...ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా

మాగంటి సురేష్ కుమార్ తండ్రి వెంకటేశ్వర్లు,
ఉద్యోగి,పనిచేయుచున్నది: అగ్నిమాపక కేంద్రం,
చీరాల టౌన్ మరియు పట్టణం, బాపట్ల జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 29-12-25 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 29-12-2025

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం : 9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 36/2024

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు,
వైఎస్ఆర్ సర్కిల్ బ్రాంచి, గిద్దలూరు.
ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, వైఎస్ఆర్ సర్కిల్ బ్రాంచి, గిద్దలూరు.
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, గిద్దలూరు .. వాది

వర్సస్

దండెబోయిన కోటేశ్వరమ్మ మరియు ఒకరు .. ప్రతివాదులు

టు,

1వ ప్రతివాది చిరునామా

దండెబోయిన కోటేశ్వరమ్మ భర్త ఆంజనేయులు,
డోర్ నెం:6-40, రౌతుపల్లె గ్రామం,
రాజుపాలెం పోస్టు, కొమరోలు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 31-12-25 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 31-12-2025

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం: 9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO : 40/2024

మద్దుల సరస్వతి మరియు ముగ్గురు .. వాదులు

వర్సస్

కర్నాటి అహల్యా దేవి అలియాస్ అహల్యమ్మ చనిపోతే వారసులు కర్నాటి మోహన్ రెడ్డి వగైరాలు ..ప్రతివాదులు

టు,

1వ ప్రతివాది చిరునామా

కర్నాటి మోహన్ రెడ్డి తండ్రి లేట్ రామక్రిష్ణా రెడ్డి,
కేరాఫ్ డొక్కుపల్లె సుధాకర్ రెడ్డి,
డోర్ నెం: 35-3-69/370/డి, ఏపీహెచ్ బి కాలనీ,
ఒంగోలు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 29-12-25 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 29-12-2025

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం : 9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 450/2025

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు,
వైఎస్ఆర్ సర్కిల్ బ్రాంచి, గిద్దలూరు.
ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు,
వైఎస్ఆర్ సర్కిల్ బ్రాంచి, గిద్దలూరు.
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్,
గిద్దలూరు .. వాది

వర్సస్

పందనబోయిన శ్రీనివాసులు మరియు ఒకరు .. ప్రతివాదులు

టు,

ప్రతివాదుల చిరునామా

D1) పందనబోయిన శ్రీనివాసులు తండ్రి తిమ్మయ్య,
నారాయణ పల్లె గ్రామం, అర్ధవీడు మండలం,
ప్రకాశం జిల్లా.
D2)పందనబోయిన తిరుమలయ్య తండ్రి తిమ్మయ్య,
తిరుపతి పల్లి గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 31-12-25 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 31-12-2025

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం : 9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 489/2025

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, ముండ్లపాడు బ్రాంచి, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, ముండ్లపాడు బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, ముండ్లపాడు. .. వాది

వర్సస్

ఇల్లూరి చిన్ననాగూరి మరియు ఒకరు..ప్రతివాదులు

టు,

1వ ప్రతివాది చిరునామా

ఇల్లూరి చిన్న నాగూరి తండ్రి నాగూరయ్యా,
సంజీవరావు పేట గ్రామం మరియు పోస్టు,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 30-12-25 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 30-12-2025

ఇట్లు
పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం : 9948897433

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 112/2023

గుర్రాల ఆనందరావు .. వాది

వర్సస్

గుర్రాల మరియమ్మ వగైరాలు .. ప్రతివాదులు

To,

10వ ప్రతివాది చిరునామా

తాటగిరి సౌభాగ్యమ్మ భర్త టి విజయ్ పాల్,
వయస్సు సుమారు 50సం.లు, కేరాఫ్
గుర్రాల చంద్రశేఖర్, హౌస్ నెం 137,
నల్లబండ బజార్, గిద్దలూరు గ్రామం
మరియు మండల, ప్రకాశం జిల్లా,ఏపి.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 09-01-2026న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీపరోక్ష మందు సదరు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 22-12-2025 ఇట్లు
మోడీ పిచ్చయ్య యాదవ్,
అడ్వకేట్, గిద్దలూరు,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

PASSPORT MISSING

I,**JONNALAGADDA VENKATA SRINU** S/O **J VENKATA KONDAIAH, SUNNIPENTA VILLAGE, SRISAILAM MANDAL, NANDYAL DIST, AP.** I have lost my Original Passport No: Y8600148. While traveling from MARKAPUR to KOMAROLE. Any body found please inform. Cell: 8139917612.

దావా సమను

అండర్ ఆర్డర్ 5 రూల్ 1 & 5 ఆఫ్ సి.పి.సి.

కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం.119 / 2024

చామల రమణయ్య మరియు వగైరాలు...వాదులు

వర్సెస్

కర్నాటి తిరుపతమ్మ మరియు వగైరాలు ....ప్రతివాదులు

టు

ప్రతి వాదులు :

D2) వేదగిర్ అనంత లక్ష్మి భర్త చలపతి రావు
D4) మతుకుమల్లి సరోజినీ దేవి
భర్త యం.ఆర్ మనోహర్ రావు
సాకిన్ నరసమాంబ పురం గ్రామం,
వెలిగండ్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాదులు దావా పరిహారము కోరి మీ పైన దావా దాఖలు చేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలున్నచో తే: 30-12-2025 దిన పగలు 10 : 30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడర్ ద్వార గాని, పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనేది. లేనిచో మిమ్ములను ఎక్స్ పార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది: 30-12-2025
కనిగిరి
తేది : 22-12-2025

// By order of the court//

అబ్దుల్ గఫార్ షేక్
వాదులు తరపు న్యాయవాది
కనిగిరి, ప్రకాశం జిల్లా.

సుబ్బయ్యకు డాక్టర్ మాదాసి నివాళి

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని దాసిరెడ్డిపాలెం పాలెంకు చెందిన బీసీ సెల్ మండల అధ్యక్షుడు బాలిశెట్టి కొర్నేలు మేనమామ మునగల సుబ్బయ్య అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న వైసిపి సిఇసి సభ్యుడు డాక్టర్ మాదాసి వెంకయ్య సుబ్బయ్య మతదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చాడు. నివాళులర్పించిన వారిలో వైసిపి కన్వీనర్ బచ్చుల కోటేశ్వరరావు, వైసిపి నాయకులు మండల మాలకొండయ్య, యామవరపు వీర వసంతరావు,షేక్ వన్నూరు,శేఖర్ రెడ్డి, సుల్తాన్, కొర్నేలు, శివరాం, రాజబాబు, ఇస్సాకు,కష్ణ తదితరులు ఉన్నారు.

ఈమని రాఘవయ్యకు నివాళి

ప్రజాశక్తి-మద్దిపాడు

డోలు విద్యలో ఈమని రాఘవయ్య ప్రసిద్ధుడిగా పేరు ప్రఖ్యాతలు పొందారని శ్రీ నటరాజ కళాకేంద్రం అధ్యక్షుడు ఆరి సూర్యనారాయణ తెలిపారు. మద్దిపాడులోని రాఘవయ్య విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కళాకారులు కె. సుబ్బారావు, యలమంద, జి.నరసింహారావు మాట్లాడుతూ రాఘవయ్య జీవిత విశేషాలు, అనుభవాల గురించి తెలిపారు. ప్రపంచ నాద సర్వ విధ్వాన్ చిన్న మౌలా తో కలిసి అనేక చోట్ల కచేరీలు, సన్మానాలు, బిరుదులు ప్రశంసలు పొందారని పేర్కొన్నారు. మద్దిపాడు కళా కేంద్రానికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి రాఘవయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, కళాభిమానులు వివేక్, గంటా కోటేశ్వరరావు, రామాంజనేయులు, గాజుల పాలెం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మన్నం రమణయ్యకు నివాళి

ప్రజాశక్తి -పామూరు

పామూరు పంచాయతీ పరిధిలోని డివిపాలెంకు చెందిన మన్నం రమణయ్య (48) సోమవారం రాత్రి మృతిచెందాడు. మృతుడు వికలాంగుడు. ఆయనకు వచ్చే వికలాంగ పెన్షనుతోనే కుటుంబం జీవనం సాగిస్తున్నారు. దీంతో ఆయన మట్టి ఖర్చుల కోసం రాచూరి ఏలియా అతని స్నేహితుల ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. బక్కా రవీంద్ర, ఖాసీం పీరా, ప్రభాకర్ తదితరులు రమణయ్య మృతదేహాన్ని సందర్శించిన నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

ఉపాధి హామీ

ఇక రాష్ట్ర కేటాయింపులపైనే..

(మొదటిపేజీ తరువాయి)

వ్యవసాయ కార్మిక సంఘం నేతృత్వంలో ఆందోళనలు కూడా చేపట్టారు. కొత్త నిబంధనలతో ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం కానుంది. నిధుల కేటాయింపులు సకాలంలో చూపే పరిస్థితి లేదు. ఈ గందరగోళంలో అధికారులు కూడా పనులు ఏమాత్రం కల్పిస్తారనేదీ చూడాలి. మళ్లీ పేదలు పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లక తప్పేలా లేదు. కేంద్రం కేవలం పేర్లు మార్పులతోనే ఆగకుండా భవిష్యత్‌లో ఈ చట్టం అమలునే ప్రశ్నార్ధకం చేసింది. సిపిఎం, సిపిఐ, ఇతర వామపక్షాలు ఇప్పటికే ఆందోళనలు చేపట్టాయి. కూటమి పార్టీలు, వైసిపి మాత్రం స్పందించలేదు.

'మోడీ' విధానాలను ప్రతిఘటించాలి

(మొదటిపేజీ తరువాయి)

సిఐటియు మహాసభల్లో ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే, అమెరికా అధ్యక్షుడు చెప్పినట్టు మన వ్యవసాయ రంగాన్ని నడపటం దారుణమని అన్నారు. మన ఎగుమతి, దిగుమతుల్ని మన దేశ ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్ణయించాలని, ట్రంప్ కోరినట్లు నిర్ణయించటం అనేది దుర్మార్గమని అన్నారు. ప్రజా సమస్యల్ని పక్కదారి పట్టిస్తూ, మతోన్మాద చర్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉసిగొల్పుతున్నాయని అన్నారు. ప్రజల ఐక్యతపై దెబ్బకొడుతున్న పాలకుల కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. ఈ కుతంత్రాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గంతో కలిసి రైతులు, రైతు కూలీలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కేజీ మస్తాన్, జి.బాలనాగయ్య, కంకణాల వెంకటేశ్వర్లు, అన్నవరపు శేషారావు పాల్గొన్నారు.

ఆలిండియా మహాసభలు జయప్రదం చేయాలి

సిఐటియు జిల్లా మాజీ నాయకుడు సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి-పామూరు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక పప్పు వెంకోబరావు మీటింగ్ హాల్‌లో టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా మాజీ నాయకుడు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు ఈనెల 31నుంచి 2026 జనవరి 4 విశాఖ పట్నంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో కార్మిక, కర్షకుల సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. జనవరి 4న నిర్వహిస్తున్న బహిరంగ సభలో లక్షలాదిమంది కార్మికులు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బత్తుల నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా మాజీ నాయకుడు కె. మాల్యాది, అధ్యక్షుడు సయ్యద్ నాయబ్ రసూల్, కార్యదర్శి సత్యనారాయణ, ట్రెజరర్ పఠాన్ జిలాని, సభ్యులు కరీం, కాశం సాహెబ్, కాలేషా, రహంతుల్లా, పవన్ కుమార్, సిహెచ్.వెంకటస్వామి, ఎం.తేజ, బాలకష్ణ, ఖాజా మోహిద్దిన్, ఎస్‌కె. రసూల్, ఎస్.రవి, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని బోర్లు సీజ్

ప్రజాశక్తి-జరుగుమలి

అనుమతి లేని బోర్లను భూగర్భ జలశాఖ, తహశీల్దారు సోమవారం పరిశీలించి సీజ్ చేశారు. నీటిని తోడేస్తున్నారు అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురి తమైన కథనానికి అధికారులు స్పందించారు. జరుగు మల్లి మండలం వావిలేటిపాడు అడ్డ రోడ్డు వద్ద ఉన్న ఐస్ ఫాక్టరీ, రొయ్యల కర్మాగారాన్ని తనిఖీ చేశారు. ఐస్ కర్మాగారం రికార్డు లను పరిశీలించారు. రొయ్యల కర్మాగారం పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అక్కడి బోర కు అనుమతులు లేక పోవడం గుర్తించి సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూగర్భ జల శాఖ ఇన్‌స్పెక్టర్లు ఎం. సురేష్, ఎస్. వెంకటేశ్వర్లు, తహశీల్‌దారు పి, మురళి ఆర్ఐ ప్రసూన, విఆర్ఓ రామారావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కథనానికి స్పందన

దర్శిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

దుస్తులు పంపిణీ చేస్తున్న గొట్టిపాటి లక్ష్మి

దర్శిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ లక్ష్మి తెలిపారు. స్థానిక క్రిస్టియన్‌పాలెం చర్చి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను డాక్టర్ కడియాల లలితసాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె త్వరలో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం బాప్టిస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్‌వేడుకలు సందర్భంగా పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ వై.మహేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, మున్సిపల్ ఉపాధ్యక్షుడు గర్నెపూడి స్టీవెన్, వార్డు మెంబర్ దినకర్, మహిళా నాయకురాలు శోభారాణి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

విద్యావనరుల కేంద్రంలో మొక్కలు నాటిన కానిస్టేబుల్

ప్రజాశక్తి- పిసిపల్లి

మండల విద్యా వనరుల కేంద్రంలో హెడ్ కానిస్టేబుల్ మతకపల్లి రామచంద్రారెడ్డి మంగళవారం మొక్కలు నాటారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిపల్లిలో తాను విధులు నిర్వహించినందుకు గుర్తుగా ఎంఆర్‌సి కార్యాలయంలో మొక్కలు నాటినట్లు తెలిపారు. మామిడి, నేరేడు, బాదం, ఆపిల్ మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఒలు సంజీవ్, ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటి వాటని సరంక్షించాలన్నారు. మొక్కలు పెంపకం వల్ల పర్యావరణంలో సమ్యతుల్య ఏర్పడుతుందని తెలిపారు. అందు కదోసం ప్రతి వ్యక్తి ఓ మొక్కను నాటాలన్నారు. ఉపాధ్యాయులు బి.విజయ్, ఎంఐఎస్. కొండయ్య, మాధవ ,సిఆర్‌టిలు వెంగయ్య, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి అల్పహారం తింటున్న డిడిఒ శ్రీనివాసరెడ్డి

మౌలిక వసతుల కల్పనకు కృషి : డిడిఒ

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలను కనిగిరి డివిజన్ డెవలప్‌మెంట్ అధికారి కె.శ్రీనివాసరెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారా లేదని అని పరిశీలించారు. ఆర్ఓ వాటర్ ప్లాంట్ మరమ్మలకు గురికావడం, టాయిలెట్ డోర్స్ దెబ్బతిని ఉండటాన్ని గమనించి సమస్యను ఐటిడిఎ అధికారుల దష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కషి చేస్తామని తెలిపారు. పభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చక్కగా చదివి ప్రయోజకులు కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గురుస్వామి రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రెండవ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టు, ఒంగోలు

IA No : 856/2022

AS No : 130/2022

కందుల సంపతమ్మ ....వాది

వర్సెస్

రాయపూడి సీతమ్మ వగైరాలు ... ప్రతివాదులు

To

R2) ముత్తన మనోహరమ్మ

W/o వెంకయ్య R/O చేకూరపాడు గ్రామం

ప్రకాశం జిల్లా

పై నెంబర్ AS 130/2022 IN IA 856/2022 అప్పిలు లో రెస్పాండెంట్లు R2 వారికి నోటీసులు జారీ కానందున శ్రీకోర్టు వారు మీ నోటీసు లు నిమిత్తమై పేపర్ ద్వారా ప్రకటనకు ఉత్తర్వులు జారీ చేసి యున్నారు తేది08-01-2026 న పై తెలిపిన కోర్టు నందు ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

కోలా శివప్రసాద్

అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ రెండవ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టు ఒంగోలు

AS No : 130/2022

కందుల సంపతమ్మ ....వాది

వర్సెస్

రాయపూడి సీతమ్మ వగైరాలు ... ప్రతివాదులు

To

R2) ముత్తన మనోహరమ్మ

W/o వెంకయ్య R/o చేకూరపాడు గ్రామం

ప్రకాశం జిల్లా

పై నెంబర్ AS No : 130/2022 అప్పిలు లో రెస్పాండెంట్లు R2 వారికి నోటీసులు జారీ కానందున శ్రీ కోర్టు వారు మీ నోటీసు లు నిమిత్తమై పేపర్ ద్వారా ప్రకటనకు ఉత్తర్వులు జారీ చేసి యున్నారు తేది 08-01-2026 న పై తెలిపిన కోర్టు నందు ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేనియెడల పై అప్పిలును మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

కోలా శివప్రసాద్

అడ్వకేట్, ఒంగోలు

నోటీసు

అండర్ ఆర్డర్ 39 రూల్ 1 & 2 ఆఫ్ సి.పి.సి.

కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.343/2024

ఓ.ఎస్.నెం.119/2024

చామల రమణయ్య మరియు వగైరాలు ..పిటిషనర్లు

వర్సెస్

కర్నాటి తిరుపతమ్మ మరియు వగైరాలు ... రెస్పాండెంట్లు

టు

రెస్పాండెంట్లు :

R2) వేదగిర్ అనంత లక్ష్మి భర్త చలపతి రావు

R4) మతుకుమల్లి సరోజినీ దేవి

భర్త యం.ఆర్ మనోహర్ రావు

సాకిన్: నరసమాంబ పురం గ్రామం,

వెలిగండ్ల మండలం, ప్రకాశం జిల్లా..

పై నెంబరున పిటిషనర్లు అండర్ ఆర్డర్ 39 రూల్ 1 & 2 పిటిషన్ పరిహారము కోరి మీ పైన పిటిషన్ దాఖలు చేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలున్నచో తే:30-12-2025 దిన పగలు 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడర్ ద్వార గాని, పైకోర్టు వారి ఎదుట హాజరై తెలుపు కొనేది. లేనిచో మిమ్ములను ఎక్స్‌పార్టీగా తీర్మానించ బడునని తెలుసుకొనేది.

వాయిదా తేది: 30-12-2025

కనిగిరి

తేది : 22-12-2025

// By order of the court //

అబ్దుల్ గఫార్ షేక్

పిటిషనర్లు తరపు న్యాయవాది

కనిగిరి, ప్రకాశం జిల్లా.

మంత్రి స్వామితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

మంత్రి స్వామిని కలిసిన కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామిని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య ఏపి సెక్రటేరియట్‌లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి అంశాలతో పాటు వివిధ సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చించారు. పేదలు, బలహీన వర్గాలకు మరింత మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహశీల్దారు రవినాయక్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బల్లికురవ

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు రవి నాయక్ ప్రజాశక్తి 2026 క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ప్రహస్య, ఆర్ఐ పోతురాజు, విఆర్ఒలు అశోక్, ప్రసన్నకుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ పి లిల్లి

తూనికలు, కొలతల పట్ల అవగాహన

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రతి వినియోగదారుడు తూనికలు కొలతలపట్ల అవగాహన కల్గిఉండాలని తూనికల కొలతల అసిస్టెంట్ కంట్రోలర్ పి లిల్లీ అన్నారు. స్థానిక జాతీయ రహదారి ప్రక్కన గల భారత్ పెట్రోల్ బంకులో జాతీయ వినియోగదా రుల దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పెట్రోలు, డీజిల్ కొనుగోలు చేసే ప్రతి వినియోగదారుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. భారత్ పెట్రోల్ బంక్ సేల్స్ ఆఫీసర్ కొనాల్, బాపట్ల, చీరాల లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్లు రామదాసు, నాగేశ్వరావు, పలు పెట్రోలు కార్పొరేషన్ డీలర్లు పివి సురేష్, జై భారత్‌రెడ్డి, ఉదయ్ పాల్గొన్నారు.

రాయితీతో అదనపు లోడు అనుమతి

ప్రజాశక్తి - అద్దంకి

గృహ విద్యుత్ వినియోగదారులు 50శాతం రాయితీతో గృహ అదనపు విద్యుత్ లోడ్ క్రమబద్ధీకరించుకునే అవకాశం ఈనెల 31 వరకు ప్రభుత్వం కల్పించిందని ఎఇ నల్లూరి మస్తాన్‌రావు తెలిపారు. ఇప్పటివరకు డివిజన్ పరిధిలో 6354 వేల మంది విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రూ.1.26 కోట్లు చెల్లించి అదనపు లోడు క్రమబద్ధీకరించు కున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ డిసెంబర్ 31లోగా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామీణ పేదలకు ప్రతినెల నిర్ణీత తేదీల్లో వైద్యసేవలు అందిస్తున్న 104 వాహనంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడారు. 104 ఉద్యోగుల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడ్డ చందంగా ఉందని అన్నారు. అరవింద సంస్థ నుండి భవ్య సంస్థకు మారిన 104 ఉద్యోగులను యజమాన్యం వేధింపులు గురి చేస్తుందని అన్నారు. ఉద్యోగులకున్న 15 సాధారణ సెలవులు రద్దు చేశారని తెలిపారు. నెలకు ఒక సెలవు పెట్టినా జీతంలో కోత విధిస్తున్నా రని అన్నారు. గత ఆరు నెలల నుండి పేస్లి ప్పులు, జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వలేదని అన్నారు. ప్రతినెల అరవిందోలో పనిచేస్తున్న జీతం కంటే రూ.500 నుండి రూ.2వేల వరకు తగ్గించి ఇస్తున్నారని అన్నారు. ప్రశ్నించిన ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తూ డ్యూటీలు చేయకుండా ఆపుతున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి 104 ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ వినోద్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి సురేందర్ నాయుడు, పి పవన్ కుమార్, ఎం హరిబాబు, సిహెచ్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న 104 ఉద్యోగులు

శ్రీ గౌతమి గర్ల్స్ కాలేజీ ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని శ్రీ గౌతమి గర్ల్ జూనియర్ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గీత సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ వలివేటి మురళి, ట్రస్ట్ ప్యానెల్ సభ్యులు నేరెళ్ల భాగ్య లక్ష్మి, కాలేజీ ప్రిన్సిపాల్ టి రవీంద్రబాబు మాట్లాడారు. నూతన విద్యార్థినులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభ వెలికి తీసుకోవాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థినుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎంవి మాస్టారు మాట్లాడుతూ విద్యార్థినులో దాగి ఉన్న ప్రతిభ వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని తెలిపారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థినుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు, నాటికలు, సాంస్కృతిక కార్యక్రమా లు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్లు కె వెంకట్రావు, ఎన్‌వి శ్యామ్ ప్రసాద్, కె శ్రీనివాసరావు, సిహెచ్ వరప్రసాద్, ఎం శ్రీనివాస రావు, వి శ్రీనివాసరావు, డి రాజేంద్ర పాల్గొన్నారు.

బహుమతులు అందిస్తున్న కరస్పాండెంట్ ఎంవి

సిఎంతో జూమ్ మీటింగ్‌లో విద్యార్థులు

ప్రజాశక్తి - వేటపాలెం

సిఎం చంద్రబాబునాయుడుతో క్వాంటమ్ కంప్యూటర్‌పై జూమ్ మీటింగ్లో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. క్వాంటమ్ కంప్యూటింగ్‌పై జరిగిన జూమ్ మీటింగ్‌లో సిఎంతో తమ విద్యార్థులు మాట్లాడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్వాంటమ్ కంప్యూటింగ్ ఒకటేనని, దాని ఉపయోగాలు అనేకమని తెలిపారు. 2047 నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్‌లో దేశంలోనే ఎపి మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. క్వాంటమ్ అప్లికేషన్స్ డేటా సెంటర్స్, ఎకోసిస్టమ్స్, గ్రీన్ ఎనర్జీ రంగంలో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. క్వాంటమ్ కంప్యూటింగ్ నాలెడ్జిని ఉపయోగించి ఏదైనా సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులు కష్టపడి కెరియర్‌లో వృద్ధి చెంది రాబోయే 30ఏళ్లలో గ్లోబల్ లీడర్స్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ జూమ్ మీటింగ్‌లో ఎఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ హరికిషన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎఐఎంఎల్ విభాగం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జూమ్ మీటింగులో పాల్గొన్న సెయింట్ ఆన్స్ విద్యార్థులు

త్రో బాల్ పోటీలకు ఉపాధ్యాయులు ఎంపిక

ప్రజాశక్తి - సంతమాగులూరు

వచ్చే జనవరి 2న మంగళగిరిలో జరగనున్న రాష్ట్ర స్థాయి త్రో బాల్ పోటీలో పాల్గొనేందుకు మండలం నుండి ఏడుగురు ఉపాధ్యాయినిలు ఎంపికైనట్లు ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. పిట్లవానిపాలెం మండలం ఖాజీపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో త్రో బాల్ మహిళల జిల్లా జట్టు ఎంపిక చేసినట్లు తెలిపారు. చీరాల డివిజన్ నుండి సంతమాగులూరు టీం, బాపట్ల డివిజన్ నుండి కర్లపాలెం టీంలు ఎంపిక చేసినట్లు తెలిపారు. 26 జిల్లాల నుండి 26 జట్లు పోటీలో పాల్గొన్నట్లు తెలిపారు. మన్నెం అరుణ, జొన్నలగడ్డ ద్రాక్షాయని, షేక్ నసీమా, షేక్ షహనాజ్ బేగం, దేవర లీలారాణి, వనవమా ఏసమ్మ, షేక్ ఖాదర్ బి ఎంపికైనట్లు తెలిపారు. త్రో బాల్ పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయినిలకు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ విజేతలుగా నిలవాలని కోరారు.

క్రీడా పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఎల్ఒసి అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు వ్యక్తులకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.8లక్షలకు సంబంధించిన ఎల్ఓసిని మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం అందజేసినట్లు మండలంలోని చిన్నమల్లవరం తెలుగుదేశం నాయకులు వెల్లటూరి నాగేశ్వరరావు తెలిపారు. గ్రామానికి చెందిన నందవరపు భాజమ్మకు రూ.6లక్షలు, కొండ్రగుంట నాగేశ్వరరావుకు రూ.2లక్షలకు ఎల్ఓసిలు అందజేశారు.

సంతమాగులూరు : మండలంలోని పుట్టావారిపాలెం సమీపంలోని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో 47 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసిలు మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతా రామారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ సాంబశివరావును కలిసిన రాఘవ

టిడిపి అభ్యున్నతికి కృషి చేయాలి

ప్రజాశక్తి - మార్టూరు

తెలుగుదేశం బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నక్కల రాఘవరావు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఇసుక దర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా, పార్టీ విధానాలు క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో పార్టీ అనుబంధ విభాగాల కమిటీలు పటిష్టం చేయాలని కోరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పనిచేస్తే రానున్న రోజుల్లో తెలుగుదేశం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం వాణిజ్య విభాగం పార్లమెంట్ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీహరి పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశాల భవనానికి నేడు శంకుస్థాపన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ కార్యాలయ సమీ పంలోని ఆయుర్వేద వైద్యశాల నూతన భవన నిర్మాణానికి శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు బుధవారం శంకుస్థాపన చేయనున్నట్లు టిడిపి రాష్ట్ర కార్య దర్శి తూనుగుంట్ల సాయి బాబా తెలిపారు. ఈ వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరడంతో దానిని తొలగించి నూతన భవనం నిర్మించేందుకు ప్రభుత్వం రూ.35 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

టి సాయిబాబా

మంత్రి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని నాగులపాడు రోడ్డులోని కామేపల్లి కళ్యాణ మండపంలో నేటి బుధవారం నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి సెమీ క్రిస్మస్ వేడుకలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నారు. కార్యక్రమం అనంతరం నియోజకవర్గ పరిధిలోని అద్దంకి పట్టణం, ఐదు మండలాలకు చెందిన పాస్టర్లకు బట్టలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

పుట్టిన పత్రం జారీ..

చిన్నారి చదువుకు దారి

జనన ధృవీకరణ పత్రం ఇస్తున్న అధికారులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన చిన్నారి స్థానికంగా విద్యాభ్యాసం చేసేందుకు ఆటంకం ఏర్పడినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ దృష్టికి వెళ్ళడంతో సత్వరమే సదరు సమస్యను పరిష్కరించారు. దీంతో ఆ విద్యార్థి చదువుకు ఏర్పడిన ఆటంకాలు తొలగిపోయాయి. జిల్లాలోని అమృతలూరు మండలం ఇంటూరు గ్రామంలో రాజస్థాన్‌కు చెందిన దేవిసింగ్ తన కుటుంబంతో నివసిస్తూ పానీపూరి విక్రయంతో జీవనం సాగిస్తున్నారు. ఆయన కుమారుడు కార్తీక్ కుషుభాహ్ రాజస్థాన్‌లో జన్మించి ఉన్నందున స్థానికంగా పాఠశాలలో చేరడానికి అవసరమైన జనన ధృవీకరణ పత్రం లేనందున సమస్యలు ఎదుర్కొన్నారు. ఇంటూరు పాఠశాలలో చదువుకునేందుకు ఆధార్ తప్పనిసరి, ఆధార్ కోసం జనన ధృవీకరణ పత్రం అవసరం కాబట్టి సదరు చిన్నారి పాఠశాల చేరడం కష్టమయింది. ఈ సమస్యపై ఆ చిన్నారి తండ్రి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీ దాఖలు చేసిన వెంటనే అమృతలూరు మండల తహశీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ల సహకారంతో కేసు పరిశీలించారు. అవసరమైన ధృవీకరణల తర్వాత, ఇంటూరు పంచాయతీ కార్యదర్శి సిఫార్సు ప్రకారం చిన్నారికి జనన ధృవీకరణ పత్రం జారీ చేశారు. దీంతో దేవిసింగ్ కుమారుడు కార్తీక్ కుషుభాహ్ ఆధార్ నమోదుకు మార్గం సుగమమై, పాఠశాలలో చేరేందుకు అవకాశం లభించింది. చదువుకు అడ్డుగా నిలిచిన సమస్య తొలగిపోవడంతో అర్జీదారుడు దేవిసింగ్, ఆయన కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను మానవీయంగా, త్వరితగతిన పరిష్కరించడంలో జిల్లా యంత్రాంగం చూపుతున్న స్పందనకు ఇది కొలమానంగా నిలిచింది.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి-గిద్దలూరు

ఓ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదైంది. ఈ ఘటన గిద్దలూరు మండలం ఉప్పలపాడులో చోటుచేసుకుంది. గిద్దలూరు మండలం ఉప్పలపాడులో నివాసముంటున్న వెంకటేశ్వర రెడ్డి (24) ప్రేమ పేరుతో అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికకు దగ్గరయ్యాడు. మైనర్ బాలిక గిద్దలూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతుంది. అయితే ఈ నెల 19 శుక్రవారం మైనర్ బాలిక పాఠశాలకు రాకపోవడంతో పాఠశాల సిబ్బంది తల్లితండ్రులకు ఫిర్యాదు చేశారు. పాఠశాలకి ఎందుకు వెళ్లలేదని బాలికను తల్లిదండ్రులు విచారించడంతో అసలు నిజం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి ప్రేమ పేరుతో తనను బయటకు తీసుకెళ్లి అత్యాచారం చేసాడని తెలపడంతో.. తల్లిదండ్రులు గిద్దలూరు అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అర్బన్ సీఐ సురేష్ నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జాబ్‌మేళాల ద్వారా

ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జాబ్ మేళాల నిర్వహణ ద్వారా ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వద్ధి సంస్థ వారి ఆధ్వర్యం లో ఈ నెల 30న బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో నిర్వహించే జాబ్ మేళా గోడ పత్రికను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. జిల్లాలో విస్తృతంగా జాబ్ మేళాలు నిర్వహించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారిణి యం.మాధవి, ప్లేస్‌మెంట్ అధికారులు శ్రీనివాస్, రవి కిరణ్, హారిక సౌగంధి పాల్గొన్నారు.

25న మనుస్మృతి దహన దినోత్సవం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మనుస్మృతి దహన దినోత్సవాన్ని ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో 1927 డిసెంబర్ 25న మహారాష్ట్రలోని మహాద్‌లో దళితులు అంటరానితనం, కుల వివక్ష, స్త్రీల పట్ల వివక్షకు వ్యతిరేకంగా మను స్మృతిని బహిరంగంగా దహనం చేసిన చారిత్రక సంఘటన జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా జరిగే దహన్ దివాస్‌ను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.

'ప్రైవేటు'కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ప్రభుత్వ పాఠశాలలో సీట్లు లేవని బోర్డు పెట్టే సమయం వస్తుంది..
- రాష్ట్రంలో 16 వేలపైనే టీచర్ల భర్తీ
- ప్రతి సంవత్సరం డిఎస్‌సి ద్వారా టీచర్ల నియామకం
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లా కేంద్రంలో గ్రాంట్ : సియం ఎష్యురెన్స్, పియంశ్రీ రూ.148.80 లక్షలు మరియు రూ.64.70 లక్షలతో నూతనంగా నిర్మించిన పురపాలక ఉన్నత పాఠశాల భవనాన్ని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్‌తో కలిసి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. 2024 డిసెంబర్ 7న ఇదే పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్న సందర్భంగా ఈ పాఠశాలలో ఉన్న సమస్యలను ఇబ్బందులను స్వయంగా ముఖ్యమంత్రి పరిశీలించి వెంటనే ముఖ్యమంత్రి ఎస్సూరెన్స్ ద్వారా రూ.148.80 లక్షలు ప్రకటించడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారంగా సంవత్సరంలోపే ఈ పాఠశాల భవనాలు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో 16 వేల పైన టీచర్లను నియమించడం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజన పథకం డొక్కా సీతమ్మ పేరుతో సన్నబియ్యంతో నాణ్యతమైన భోజనం పిల్లలకు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో సీట్లు లేవని బోర్డు పెట్టే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారు, పిల్లలు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, అలాగే వాళ్ళ తల్లిదండ్రులకు జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ సంవత్సరం క్రితం మెగా పేరెంట్స్ మీటింగ్ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారంగా పాఠశాల భవనం పూర్తి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. 10వ తరగతి విద్యార్థుల కోసం వందరోజుల ప్రణాళికతో అందరు పాస్ అయ్యే విధంగా విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారంగా కూటమి ప్రభుత్వం మాట నిలుపుకొందన్నారు. బాపట్ల ఎంపీ తెన్నేటి కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఒక సంవత్సరం కాలంలోనే బాపట్ల జిల్లాలో ఏడు నియోజకవర్గాల కంటే బాపట్ల నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున పాఠశాల భవన నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉన్నారు. పి ఎం శ్రీ ద్వారా ఏర్పాటు చేసే పాఠశాలలో అన్ని రకాల మౌళికలు సదుపాయాలు కల్పించడంతో పాటు రూ.10 లక్షల తో కంప్యూటర్ లాబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులకు రూ.5 వేల నోట్‌బుక్స్‌ను జిల్లా కలెక్టర్, మంత్రి, యంపి చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బావుడా ఛైర్మన్ రాజశేఖర్‌బాబు, ఆర్డీవో పి.గ్లోరియా, డిఈ ఓ.డి.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహశీల్దార్ షేక్ సలీమా పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు

డి4 పరిధిలో బుధవారం నాడు ఎల్.టి. లైన్ల మరమ్మతుల కారణంగా కమ్మపాలెం 2వ లైన్ మరియు కాళికా మాత గుడి ఎదురు సందు తదితర ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డి.ఈ.ఈ కె.వి.పాండురంగారావు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పెంపుపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశం, ఆంధ్రప్రదేశ్‌ల ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పెంపుపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ సమాధానమిస్తూ దేశం, ఆంధ్రప్రదేశ్‌లో బ్యాటరీ నుంచి విద్యుత్ తీసుకొని ఎలక్ట్రిక్ మోటారుతో నడిచే వాహనాల తయారీకి ఎలక్ట్రిక్ ప్యాసింజర్ కార్ల తయారీ ప్రోత్సాహక పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో సంస్థల నుండి దరఖాస్తులను ప్రభుత్వం ఆహ్వానించిందని, 2025 అక్టోబర్ 21 వరకు దరఖాస్తులు ఏమీ రాలేదని తెలిపారు. ఈ పథకంపై దేశీయ కంపెనీలు, సామర్థ్య లబ్ధిదారులకు అవగాహన పెంచేందుకు సంప్రదింపుల సమావేశాలు నిర్వహించారన్నారు. ఈ పథకాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్రాలను సంబంధిత మంత్రిత్వ శాఖలు, కంపెనీలను కోరామని కేంద్ర మంత్రి తెలియజేశారు.

నేను ఏ పార్టీలోనూ చేరటం లేదు..

ఆత్మీయ సమావేశంలో రంగా కుమార్తె ఆశాకిరణ్

మాట్లాడుతున్న ఆశాకిరణ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వంగవీటి రాధా-రంగ మిత్రమండలి బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా కుమార్తె వంగవీటి ఆశాకిరణ్ పేర్కొన్నారు. తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరటం లేదని ఆమె స్పష్టం చేశారు. టంగుటూరు మండలం జయవరం గ్రామంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆమె మంగళవారం ఒంగోలు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక హోటల్ ఆస్టోనాలో కాపు నేతలతో సమావేశమాయ్యరు. సమావేశానికి కాపు నేత బాలిశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కాపు నేతలు బాలిశెట్టి నాగేశ్వరరావు, కాళ్లపాలెం బుజ్జి పాల్గొన్నారు.

'శ్రీ హర్షిణి'లో సెమీ క్రిస్మస్ వేడుకలు

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శ్రీహర్షిణి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. సెమీ క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిథులుగా శ్రీ హర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, డైరెక్టర్ జి.హర్షిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, దయ, క్షమ కలిగి ఉండాలని సూచించారు. నైతిక విలువలు, మానవ సంబంధాలు, సామాజిక బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైస్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్ చక్రవర్తి మాట్లాడుతూ ఇటువంటి వేడుకలు విద్యార్థులలో మానవత్వం, ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. టి.రామ పిచ్చయ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన క్రిస్మస్ గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శ్రీహర్షిణి మహిళా ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలియో చుక్కల కార్యక్రమం పరిశీలిస్తున్న విజయమ్మ

ఇళ్లకు వెళ్లి పోలియో చుక్కలు వేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

మొదటి రోజు పోలియో చుక్కలు వేయించుకోని ఐదేళ్ళ లోపు పిల్లల కోసం రెండు రోజుల పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ తెలిపారు. పట్టణంలోని బేతానీ కాలనీలో ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో చుక్కలు కేంద్రంలో వేయించుకోని చిన్నపిల్లలను గుర్తించి పిల్లలందరికీ నూటికి నూరు శాతం పోలియో చుక్కలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎపి పల్స్ పోలియో యాప్‌లో పోలియో చుక్కలు అందించిన వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. డాక్టర్ మనోజ్, డాక్టర్ మౌనిక పాల్గొన్నారు.

మాజీ వార్డు సభ్యుడు 'వేల్పూరి' మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వి కోటేశ్వరరావు (ఫైల్)

కాంగ్రెస్ అభిమాని, భట్టిప్రోలు పంచాయతీ మాజీ వార్డు సభ్యులు వేల్పూరి వెంకట కోటేశ్వరరావు మంగళవారం మృతి చెందారు. ఉదయం ఓ దిన పత్రిక చదువుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. కోటేశ్వరరావు 1986 - 91 మధ్య కాలంలో భట్టిప్రోలు వ్యవసాయ కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్‌గా, 1988- 95 లో తూనుగుంట్ల రామమోహనరావు సర్పంచిగా చేస్తున్న సమయంలో వార్డు సభ్యునిగా పనిచేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన చిన్న కుమారుడు ఎపి యువ కాపునాడు అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతికి సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ వేల్పూరి నాగేశ్వరరావు, తూనుగుంట్ల సాయిబాబా, దేవినేని రామచంద్రరావు, యర్రంశెట్టి నందీశ్వరరావు, కుంచే శంకరరావు, లక్ష్మీ ప్రసన్న కుమార్ సంతాపం తెలిపారు.

వాలీబాల్‌లో గెలుపొందిన విద్యార్థులతో వనమ రామకృష్ణ

వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ విద్యార్థుల విజయం

ప్రజాశక్తి - వేటపాలెం

ఒంగోలులో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు గెలుపొందినట్లు కళాశాల సెక్రెటరీ వనమ రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో 16 జట్లతో పోటీపడి తమ కాలేజీ విద్యార్థులు విజేతలుగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. జట్టులో ఆర్ రమణ, జివిఆర్ తేజారెడ్డి, రాజారత్నం, జి మైకేల్, కె డాని, కె సాయి కుమార్, నవీన్, ఆదిత్య, డేని వెంకట మణి కుమార్ జట్టులో ఉన్నట్లు పిడి అన్నం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు, హెచ్ఒడిలు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి - మేదరమెట్ల

జాతీయ రహదారి పరిశీలిస్తున్న ఎస్‌పి ఉమామహేశ్వర్

వార్షిక తనిఖీల్లో భాగంగా కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల పోలీసు స్టేషన్‌ను ఎస్పీ బి ఉమామహేశ్వర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు అనేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మార్టూరు, రేణంగివరం, మేదరమెట్ల పోలీసు స్టేషన్లను తనిఖీ చేస్తూ ఈ మధ్యలోని ప్రాంతాల్లో ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ వల్ల వచ్చే లాభాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఇటీవల 2700 ప్రైవేట్ బస్సులను తనిఖీ చేశామని అన్నారు. మార్టూరు నుండి గ్రోత్ సెంటర్ వరకు ఉన్న ప్రమాద స్థలాలను తనిఖీ చేశామని, ప్రమాదాలు జరగకుండా సూచనలు చేశామని అన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండటం కోసం 9 రకాల టీంలను ఏర్పాటు చేశామని అన్నారు. పోలీసు సిబ్బంది కొరత గురించి ప్రశ్నించగా కొద్ది రోజుల్లోనే 190కిపైగా కానిస్టేబుల్స్ మన జిల్లాకు రానున్నారని తెలిపారు. వాహనాలు రోడ్ల ప్రక్కన నిలిపే ప్రదేశాలను గురించి చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తగ్గించే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. అనంతరం స్టేషన్లో రికార్డులు పరిశీలించారు. ఆయనతో పాటు చీరాల డిఎస్పి మెయూన్, అద్దంకి రూరల్ సిఐ డి మల్లికార్జునరావు, మేదరమెట్ల, కోరిసపాడు ఎస్ఐలు ఎస్ఐ కె సురేష్ బాబు పాల్గొన్నారు.

పంగులూరు : జాతీయ రహదారి ఎన్‌హెచ్ 16పై మండలంలోని అలవలపాడు క్రాస్ రోడ్డును ఎస్పీ ఉమామహేశ్వర్ మంగళవారం పరిశీలించారు. ఈ ప్రదేశంలో ఎక్కువగా ప్రమాదాలు జరగటం, ఇక్కడ సరైన భద్రతా ఏర్పాట్లు లేకపోవటాన్ని పరిశీలించారు. ఆమన వెంట చీరాల డిఎస్పి మహమ్మద్ మొయిన్, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు ఉన్నారు.

మార్టూరు : మండలంలోని బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారిపై ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ ఉమామహేశ్వర్, బాపట్ల, చీరాల డిఎస్పీలు రామాంజనేయులు, మోయిన్‌లతో కలిసి మంగళవారం పరిశీలించారు. రాజుపాలెం, జొన్నతాళి, బొల్లపల్లి టోల్ ప్లాజా సమీపంలో జాతీయ రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రమాదాలకు కారణాలను నేషనల్ హైవే అధికారులు, మార్టూరు సిఐ యార్లగడ్డ శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అతివేగాన్ని నియంత్రించేలా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచన చేశారు.

27 నుంచి యోగా ఛాంపియన్ షిప్

ప్రజాశక్తి - బాపట్ల

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న నరేంద్ర వర్మ

ఇండియన్ యోగ ఫెడరేషన్ నిర్వహణలో స్టేట్ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో మండలంలోని జిల్లెలమూడిలో 44వ జాతీయ స్థాయి యోగాసన ఛాంపియన్షిప్ 2025 జయప్రదం చేయాలని శాసన సభ్యులు, యోగా ఛాంపియన్ షిప్ ఆహ్వాన కమిటీ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ కోరారు. తన నివాసం వద్ద గోడ పత్రిక మంగళవారం ఆవిష్కరించారు. దేశంలోని 26 రాష్ట్రాలకు చెందిన 16 విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్రస్థాయి ఛాంపియన్లు 600 మంది హాజరు అవుతారని అన్నారు. యోగా ప్రారంభంకు యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి హాజరవుతారని తెలిపారు. 15ఏళ్ళ అనంతరం రాష్ట్రానికి ఈ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించేందుకు బాపట్ల వేదిక కానుండడం హర్షణీయమని అన్నారు. జిల్లెళ్ళమూడి విశ్వ జనని పరిషత్ ప్రాంగణంలో 3 రోజుల పాటు జరిగే పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ యోగ అసోసియేషన్ అధ్యక్షులు కళ్ళం హరినాధరెడ్డి, కార్యదర్శి అల్లాడి రవికుమార్, వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ, ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు శీలం శ్రీనివాసరావు, విశ్రాంత ఉపాధ్యాయులు వీరభద్రరావు, అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

రైతు పక్షాన నిలిచిన చరణ్ సింగ్

ప్రజాశక్తి - బాపట్ల

అద్దంకిలో రైతులను సన్మానిస్తున్న దృశ్యం

రైతులు శ్రమించి పండించిన ఆహార ఉత్పత్తులకు కనీస మద్దతు ధర వ్యవస్థకు పునాది వేసిన ప్రధాన వ్యక్తిగా మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ ఇన్చార్జి డీన్ ఎస్ఆర్ కోటేశ్వరరావు అన్నారు. కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన జాతీయ రైతు దినోత్సవంలో చరణ్‌సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కోసం వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ బిల్లు (1938) ను ప్రవేశపెట్టిన ఘనత చరణ్ సింగ్‌కే దక్కిందని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన ఈ బిల్లు ఎంతగానో దోహద పడుతోందని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారులు ఎం రమాదేవి, బి రవీంద్రరెడ్డి, ఎస్‌కె అబ్దుల్ సలాం, జి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

అద్దంకి : పట్టణంలోని రోటరీ కార్యాలయంలో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా జరిపారు. చరణ్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. రైతులు నర్రా నాగేశ్వరావు, కాకాని హనుమంతరావు, దామా ఆంజనేయులు, నరిశెట్టి కోటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని కామేశ్వరరావు, ఊటుకూరి రామకోటేశ్వరావు, ఉబ్బా దేవపాలన, చప్పిడి వీరయ్య, పువ్వాడ రామకోటేశ్వరావు, నరసింహ రావు, షేక్ మహమ్మద్ రఫీ, ఖాజా వలి, తమ్మన శ్రీనివాసరావు, చుండూరి మురళీ సుధాకరరావు, శ్రీనివాసాయ, భువనేశ్వరి, పసుపులేటి ఆంజనేయులు, లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

కత్తెర పురుగు నివారణకు చర్యలు

ప్రజాశక్తి - బల్లికురవ

మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు వ్యాప్తి ఆరంభమైందని, దీని నివారణకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎఓ పి శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మండలంలోని కొణిదెన, రాజుపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులతో కలిసి మొక్కజొన్న పంట పరిశీలించారు. రబీ మొక్క జొన్న తొలిదశ నుంచే కత్తెర పురుగు ఆశిస్తుందని తెలిపారు. తల్లి రెక్కల పురుగు లేత మొక్కలపై పెట్టిన గుడ్లు పగిలి లద్దె పురుగులుగా మారి, గుంపులుగా ఆకుల మీద పత్రహరితాన్ని గోకి తింటూ రంధ్రాలు చేస్తాయని తెలిపారు. ఈ పురుగు నివారణకు క్లోరాంత్రోనిలిప్రోల్, ఇమామెక్టిన్ బెంజోయెట్ నీటితో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఓ మౌలాలి, విఎఎ నాగయ్య పాల్గొన్నారు.

ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

చోరీ కేసులో ఆధారాలు గుర్తింపు

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని చెన్నుపల్లిలో సోమవారం వెలుగు చూసిన గుంటుపల్లి హరిబాబు నివాస గృహంలో చోరీ కేసులో క్లూస్ టీం సభ్యులు కీలక ఆధారాలు గుర్తించారు. సోమవారం రాత్రి చోరీ జరిగిన ప్రదేశంలో మూడు ఫింగర్ ప్రింట్లను సేకరించారు. అనుమానితుల చేతి గుర్తుల నమూనాలతో వీటిని పరిశీలించనున్నారు. ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం ఈ చోరీ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులపై ప్రత్యేక సమాచారం ద్వారా దర్యాప్తు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఈ చోరీ కేసు నిందితులను అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

పొగాకు సాగు నిషేధం

ప్రజాశక్తి - అద్దంకి

నల్ల బర్లీ పొగాకు నిషేధమని ఎఓ కొర్రపాటి వెంకట కృష్ణ తెలిపారు. మండలంలోని కలవకూరు, సింగరకొండ పాలెం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత నాలుగు నెలలుగా నల్లబర్లీ పొగాకు సాగు చేయరాదని, తెల్ల బర్లీ పొగాకు సాగుకు ఖచ్చితంగా అగ్రిమెంట్ ఉంటేనే సాగు చేయాలని సూచిస్తుందని అన్నారు. నల్లబర్లీ పొగాకు సాగు చేయనప్పటికీ తెల్లబర్లీ పొగాకు సాగుకు జిపిఐ కంపెనీ ఒప్పందం తరువాత ఇస్తామని రైతుల్ని మభ్యపెట్టి తెల్లబర్లీ సాగు ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుందని అన్నారు. తెల్లబర్లీ పొగాకు సాగు చేసిన రైతులు తప్పని సరిగా కంపెనీ నుంచి అగ్రిమెంట్ తీసుకోవాలని చెప్పారు. లేకుంటే పొగాకు ఆ కంపెనీ కొనదని తెలిపారు. రైతులను మభ్యపెట్టి పొగాకు సాగు చేయించే నర్సరీలపై చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. విఎఎ సీత, ప్రత్యూష, ఎఇఓ కోటేశ్వరరావు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్మీ విశ్రాంత ఉద్యోగ మృతి

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలోని ముత్తాయపాలెంకు చెందిన లుక్కా శ్రీనివాస వరప్రసాదరావు (46) బాపట్ల వైపు నుండి ముత్తయ్యపాలెంకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఆగి ఉన్న లారీని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

కేకు తినిపిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

క్రీస్తు సందేశం ఆచరణీయం : గొట్టిపాటి

ప్రజాశక్తి - మేదరమెట్ల

యేసుక్రీస్తు లోకానికి ఇచ్చిన శాంతి, ప్రేమ సందేశం ఆచరణీమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తొలుత పత్తుల కాలనీలో నూతనంగా నిర్మించిన చర్చిని ఆయన ప్రారంభించారు. తర్వాత స్థానికులు అడిగిన స్మశాన స్థలం, ప్రార్థన నిర్వహించుకునేందుకు చర్చికి స్థలం అడిగారని, తాను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

కారంచేడు : మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. వేడుకల్లో ఎంపిడిఒ కె నేతాజీ, ఐసిడిఎస్ సూపర్వైజర్, పాస్టర్, ఎపిఎం మోహనరావు, సీసీలు, విఒఎలు పాల్గొన్నారు.

చీరాల : ప్రేమ, జాలి, దయతో సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ పండుగని ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. స్థానిక తహశీల్దారు తహసీల్దార్ గోపికృష్ణ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముందుగా పాస్టర్ పి ఇమ్మానియేల్ వాక్యోపదేశం చేశారు. కేక్ కటింగ్, క్యాండిల్ సర్వీస్ నిర్వహించారు. కార్యక్రమంలో విఆర్ఓ అసోసియేషన్ అధ్యక్షుడు డి కృష్ణారెడ్డి, కార్యదర్శి రిజ్వానా, ఆర్ఐ శేఖర్, విఆర్ఓలు అశోక్త, అరుణ, టౌన్ సర్వేయర్ గోపి కృష్ణ, బసవాచారి పాల్గొన్నారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో డాక్టర్ ఐ బాబురావు, డాక్టర్ శంకరరెడ్డి, డాక్టర్ రామకృష్ణ హనుమాన్, శ్రీనివాసమూర్తి, పురోషోత్తం, కిరణ్మయి, రాము, షటిల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక పోలీసు స్టేషన్లో సెమీ క్రిస్టమస్ వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. క్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఎస్ఐ జివి చౌదరి కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేకు కట్ చేశారు. కార్యక్రమంలో ఎపి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షంషుద్దీన్, మసీద్ ఇమామ్ సాహిద్, ట్రైనీ ఎస్ఐ గోపి, ఎఎస్ఐ సాంబశివరావు పాల్గొన్నారు.

వైదనలో పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి - బల్లికురవ

రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో మండలంలోని వైదన గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. పశువుల్లో తరచూ వచ్చే గర్భకోశ వ్యాధుల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలు రైతన్నలకు వివరించారు. పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గర్భాశయానికి తరచూ ఇన్ఫెక్షన్లు సంక్రమించే క్రమంలో సరైన సమయంలో ఎదకు రాకపోవడం, చూడు నిలవకపోవడం, తరచూ చీము కారటం వంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు. రైతులు సకాలంలో తమ పశువులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వైద్య చికిత్స చేయించాలని అన్నారు. పశువులను శుభ్రమైన వాతావరణంలో పెంచడంతోపాటు, అనారోగ్య సమస్యలు గుర్తించి వైద్యాధికారిని సంప్రదించాలని అన్నారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పశువులకు చికిత్సలు నిర్వహించి రైతులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి పావని, గోపాలమిత్రలు, గ్రామస్తులు పాల్గొన్నాను.

విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేత

ప్రజాశక్తి - అమృతలూరు

ఎపి ప్రభుత్వం, దేవాదాయ ధర్మాదాయ శాఖ, కోగంటి రామస్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్ షిప్లను మంగళవారం అందజేశారు. మండలంలోని కూచిపూడిలో 6, 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి తరగతి నుంచి ఎంపిక చేసిన ముగ్గురికి రూ.2వేలు, 8, 9, 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి తరగతి నుంచి ఎంపిక చేసిన ముగ్గురికి రూ.3వేల చొప్పున స్కాలర్షిప్లు పంపిణీ చేసినట్లు కోగంటి ఉన్నత పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు తుమ్మల కిషోర్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కోగంటి హైస్కూల్ పాలకవర్గ కార్యదర్శి యలవర్తి కుమార్ స్వామి, హెచ్ఎం మొవ్వ వెంకటేశ్వరరావు, అమృతలూరు గ్రూపు దేవస్థానంల ఇఒ ఎన్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

ఎపిఎం శ్రీమన్నారాయణను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల సమాఖ్య కార్యాలయంలో ఎపి ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో మండల సమాఖ్య సమావేశంలో తహశీల్దారు మేక శ్రీనివాసరావు, ఎంపిడిఒ సాతులూరి వెంకట రమణ, ఎపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ఎన్ఎఫ్ఎ బివి శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు రైతులకు చేరువ చేయడంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, డిఆర్డిఎ, వెలుగు, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో 365 రోజులు భూమిపై పంటలు ఉండాలని చెప్పారు. పంట వైవిధ్యతలో కంచ పంటలు, అంతర పంటలు సాగు చేయాలని చెప్పారు. దేశిచ సొంత విత్తనాలు విత్తుకోవాలని, తేలికపాటి దుక్కులు దున్నాలని, భూమిలో సూక్ష్మక్రిముల వ్యాప్తికి పిఎండిఎస్ సాగు చేయాలని, జీవ ఉత్ప్రేరకాలైన ఘన, ద్రవ జీవామృతాలు వాడాలని చెప్పారు. పురుగులు, తెగుళ్ల నియంత్రణకు ఔషధ గుణాలున్న ఆకులతో తయారు చేసిన కషాయాలు వాడాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆదర్శ రైతులు పానుగంటి సూరిబాబు, కాట్రగడ్డ శ్రీనివాస రావును సత్కరించారు. ప్రకృతి వ్యవసాయ ఎఫ్ఎంటిలు దోవ ఝాన్సీరాణి, బాలాజీ, సురేష్, వెలుగు క్లస్టర్ కో ఆర్డినేటర్స్ కె రజిని కుమారి, పి నరేంద్ర, ఆనోకు, విఎఎలు, విహెచ్ఎలు, సిడిఐ రత్న కిషోర్, మండల సమాఖ్య ప్రతినిధులు ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఇంకొల్లు : మిరపలో ఎండు తెగులు నివారణకు రైతులు చర్యలు చేపట్టాలని ఎఒ మేరెమ్మ అన్నారు. మండలంలోని దుద్దుకూరు, గంగవరం రైతు భరోసా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది జరిపారు. ఎండు తెగులు, మొదలు కుళ్ళు తెగులు, వేరు కుళ్ళు తెగులు గురించి అవ గాహన కల్పించారు. జొన్న, శనగ పొలాలు పరిశీలించారు. వీరేష్, రైతులు చింపురయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : రబీ సాగులో 2వ పంటగా వేసిన మినుము, పెసర సాగులో రైతులు కలుపు నివారణకు చర్యలు తీసుకోవాలని ఎడిఎ ఎ లక్ష్మి రైతులకు సూచించారు. మండలంలోని ఆళ్లవారిపాలెం, రాజోలు గ్రామాల్లో ఎఒ ఎండి ఫారూఖ్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. పొలాల క్షేత్ర సందర్శన, రైతులకు సాగు సూచనలు చేశారు.

పంగులూరు : పకృతి వ్యవసాయ విభాగం ఎపిఎం కోటేశ్వరరావు మాట్లాడుతూ పకృతి వ్యవసాయ ఉత్పత్తులు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ఇంటి వద్ద ఉన్న ఖాళీ స్థలంలో ప్రతి ఒక్కరూ పెరటి తోటలు పకృతి వ్యవసాయ విధానంలో పెంచుకోవాలని అన్నారు. రైతులు తమకున్న వ్యవసాయం భూమిలో కొంతమేర ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలు పండించుకుని వినియోగించుకోవాలని సూచించారు. ఎంటి శిరీష మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పనుల గురించి ఎన్ఎంఎన్ఎఫ్ ద్వారా గ్రామాల్లో జరగబోవు పకృతి వ్యవసాయం గురించి తెలిపారు. ఎఒ డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పకృతి వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగు పడుతుందని అన్నారు. యూరియా వంటి రసాయన ఎరువుల స్థానంలో ఘన జీవామృతం, ద్రవ జీవామృతం వంటివి వినియోగించి వ్యవసాయ పెట్టుబడులు తగ్గించుకోవాలని అన్నారు.

మాట్లాడుతున్న పంగులూరు ఎఒ డి సుబ్బారెడ్డి

సర్దార్ వల్లభాయ్ పటేల్కు ఘన నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పట్టణంలో నిర్వహించారు. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు 'స్వయం జ్యోతి మహిళా మండలి' ఆధ్వర్యంలో స్థానిక విశ్వ భారతి జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు మంగళవారం నిర్వహించారు. విశ్వ భారతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాగులూరి శ్రీనివాసరెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు బి కీర్తన అధ్యక్షత వహించారు. సంస్థ కార్యదర్శి పవిత్ర మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. బ్రిటిష్ పాలన ముగిశాక చిన్నాభిన్నంగా ఉన్న 560కిపైగా సంస్థానాలను ఏకం చేసిన ఘనత పటేల్దేనని అన్నారు. ఆయన చూపిన రాజనీతిజ్ఞత, ధైర్యం కారణంగానే నేడు ఒకే దేశంగా ఉండగలుగుతున్నామని పేర్కొన్నారు. దేశ ఐక్యతకు పటేల్ ఒక శిల్పి వంటి వారని అన్నారు. పటేల్ జీవిత విశేషాలపై నిర్వహించిన ప్రసంగ, వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. పోటీలు ఈనెల 31 వరకు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బండారు ఆదినారాయణ, డైరెక్టర్ మట్టి శ్రీనివాసరావు, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ కె రవీంద్రబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బి కీర్తన

చలి, మంచుతో అవస్థలు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలో ప్రజలు ఉదయం కురుస్తున్న మంచు, చలితో నానా అవస్థలు పడుతున్నారు. వ్యవసాయ కూలీలు ఉదయం పూట అదే మంచులో తప్పని స్థితిలో పనులకు వెళ్ళుతున్నారు. దాని కారణంగా జలుబు, దగ్గు, జ్వారాలతో ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రోజులు పనికి వెళ్ళేక పోతున్నామని ఆవేదన చెబుతున్నారు. ఉదయం వృద్దులు చలి మంటలతో సేద తీరుతున్నారు. చిన్న బిడ్డలు జలుబు, జ్వరాలతో బాధపడుతున్నారు. స్థానిక పిహెచ్సి డాక్టర్ శ్రీహర్ష చలిలో తీసుకోల్సిన జాగ్రత్తలు వివరించారు. ఉష్ణోగ్రత్తలు పడిపోతున్నందున చలి కాలంలో వెచ్చగా ఉండే ఉన్ని దుస్తులు ధరించాలని, కాచి చాలార్చిన వెచ్చని నీరు త్రాగాలని, జలుబు, దగ్గు, జ్వరం, వంటి ఇబ్బందిలు ఉంటే సొంతంగా ఎలాంటి యాంటి బైయోటిక్ మందులు వేసుకోకుండా దగ్గరలోని ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు. శ్వాస తీసుకొనుటకు ఇబ్బంది, అస్తమా, సీజనల్ ఫ్లూ వంటి వ్యాధులున్న వారు సాధ్యమైనంత వరకు సాయంత్రం చలిలో బయట తిరగకుండా ఉండాలని చెప్పారు. తప్పనిసరైతే మాస్క్, గ్లౌస్ ధరించి వెళ్ళాలని చెప్పారు. తగు మొతాదులో నీరు తీసుకొని హైడ్రేట్గా ఉండాలని, కీళ్లు, నడుము నొప్పులు త్రీవ్రం అవ్వకుండా తేలికపాటి వ్యాయామాలు చేయాలని సూచించారు. మల్టి విటమిన్ మాత్రలు, కాలషియం, విటమిన్ డి మాత్రలు వేసుకోవాలని చెప్పారు. పరిస్థితిని బట్టి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఇలాంటి చర్యలు తీసుకుంటే వ్యాధులు దారిచేరవని చెప్పారు.



ట్యాంకర్ను ఢీ కొట్టిన కారు

బ్రేక్ ఫెయిలై లారీని ఢీ కొట్టిన కారు

ప్రజాశక్తి - మార్టూరు

కారు బ్రేకులు ఫెయిలై జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీని ఢీ కొట్టిన ఘటన మార్టూరు సమీపంలోని కోలలపూడి వద్ద మంగళవారం చోటుచేసుకుంది. విజయవాడ పాయకరావుపేటకు చెందిన పి విజయ్ కుమార్ దంపతులు వ్యక్తిగత పని మీద చెన్నై వెళ్లి తిరిగి విజయవాడ వెళ్తుండగా కోలలపూడి వద్ద ముందు వెళ్తున్న కంటైనర్ లారీని బ్రేక్ ఫెయిల్ అవడంతో అదుపు చేయలేక ఢీకొట్టాడని హైవే పెట్రోలింగ్ పోలీసు నాయక్ తెలిపారు. ఈ ప్రమాదంలో ఎయిర్ బెలూన్లు తెరుసుకోవడంతో దంపతులు ఇద్దరూ స్వల్పగాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న హైవే పోలీసులు కారులో నుండి దంపతులను బయటకు తీసి మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదం జరిగిన తీరు అత్యంత భీతి గొలిపే విధంగా ఉన్నప్పటికీ కారులోని దంపతులు ఇద్దరు స్వల్పగాయాలతో బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

చెరుకుపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాక్స్ లంగడి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 21, 22 తేదీల్లో నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17 బాక్స్ లంగడి ఆటలో పాఠశాల విద్యార్థులు పంది లీలా కృష్ణ, ఎం తపస్విని పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం కాటూరి లక్ష్మీనారాయణ తెలిపారు. జనవరి 16,17 తేదీల్లో మహారాష్ట్రలోని షిరిడిలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఎపి తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు కాటూరి శ్రీనివాసరావును అభినందించారు.

దుపట్లు పంపిణీ చేస్తున్న బి పరంజ్యోతి

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

పేద విద్యార్థులకు స్వచ్ఛందంగా ట్యూషన్ సెంటర్ నిర్వహిస్తున్న కేర్ వాలంటీర్ సంస్థ సేవలు అభినంద నీయమని బిఎస్పీ రాష్ట్ర నాయకులు బొమ్మల పరంజ్యోతి అన్నారు. చలి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో నిరు పేదలకు కేర్ వాలంటీర్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బిఎస్పీ కార్యాలయంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు, ట్యూషన్కు హాజరయ్యే చిన్నారులకు దుప్పట్లు అందచేశారు. ప్రతి ఒక్కరు సేవా బావంతో కలసి పేదలను అందుకోవాలని కోరారు. చిన్నారులకు ట్యూషన్ తోపాటు ప్రతిరోజు ఒకపూట భోజనం అందిస్తోందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు, బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చెక్కు అందజేస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా నిలుస్తుందని ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలియజేశారు. ప్రకాశం జిల్లా దొనకొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ తేదీ: 11.11.2025న అనారోగ్యంతో మరణించిన కీర్తిశేషులు హెడ్ కానిస్టేబుల్ నంద్యాల శ్రీనివాసులు భార్య రాధకి బ్యాంక్ అఫ్ బరోడా వారు పోలీస్ శాలరీ ప్యాకేజీ పథకం కింద అందించిన రూ. 15,00,000/- చెక్కును మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ కుటుంబ సభ్యుల యొక్క యోగక్షేమాలు జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని, మీరంతా పోలీస్ శాఖలో భాగమని, వారికి ప్రభుత్వం నుండి అందవలసిన ఇతర అన్ని బెనిఫిట్స్ త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈరోజు అందజేసిన ఆర్థిక సహాయం ద్వారా కుటుంబానికి కొంత భరోసా కలుగుతుందనే ఆశిస్తున్నామన్నారు. ఏదైనా సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చని, పోలీసు శాఖ వారికి అండగా నిలుస్తుందని ఎస్పీ వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఆర్ఐ రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఒంగోలు బ్యాంకు అఫ్ బరోడా మేనేజర్ వికాస్ కుమార్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు

ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి, గంజాయి అక్రమ రవాణాపై దష్టి సారించి విస్తత తనిఖీలు నిర్వహించారు.

ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సెప్టెంబరు 19 నుండి ఇప్పటి వరకు జరిపిన తనిఖీలలో నమోదైన 6 గంజాయి కేసులలో మొత్తం 25 మంది నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 9 కిలోల 87 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా సెప్టెంబరు 5 నుండి ఇప్పటి వరకు రైల్వే మార్గాల ద్వారా గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పలు రైళ్లలో తనిఖీలు నిర్వహించి, నమోదైన 10 కేసులలో 12 మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 72 కిలోల 647 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. రైలు ద్వారా గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణా సమాజానికి పెద్ద ప్రమాదమని తెలిపారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఈ దిశగా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రైల్వే మార్గాలు, బస్ స్టాండ్లు, లాడ్జీలు, అనుమానాస్పద ప్రదేశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అనుమానాస్పద వ్యక్తులు, పార్సిళ్లు, లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.

గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, నిల్వ చేసే లేదా వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి మరియు మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. మత్తు పదార్థాల నిర్మూలన ద్వారా ఆరోగ్యవంతమైన, నేరరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు.

100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు కలెక్టర్ సూచనలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పేద, బడుగు, గిరిజన విద్యార్థులు పదోతరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణతసాధించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సూచించారు. మంగళవారం నాడు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా జిల్లా పరిషత్ ఆర్థిక సహకారంతో పదో తరగతి విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని సాంఘిక, వెనుకబడిన, గిరిజన సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న మొత్తం 2019 మంది పదో తరగతి విద్యార్థులకు ఈ సామగ్రి అందించనున్నట్లు తెలిపారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువే ఆయుధం కావాలని ప్రభుత్వం చదువుకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తోందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బి చిన్న ఓబులేసు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలపై భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రభుత్వ పథకాలు ఇచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మానాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఉన్న ప్రతి పదో తరగతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. వార్షిక పరీక్షల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఈ విద్యా సామగ్రిని పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రతి విద్యార్థికి ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్, జామెట్రీ బాక్స్, ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులు, పెన్సిళ్లు, స్కెచ్ పెన్ సెట్, సోషల్ స్టడీస్ మ్యాప్లో కూడిన కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఒంగోలు ఏఎస్‌డబ్ల్యూఓ రబియా, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసామగ్రి కిట్లను విద్యార్థులకు అందజేస్తున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజారోగ్య వ్యవస్థను

విచ్ఛిన్నం చేస్తున్న ప్రభుత్వాలు

కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య వ్యవస్థను ముక్కలు చేసి కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం అత్యంత దారుణమని నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాకు యూనియన్ జిల్లా అధ్యక్షులు అబ్బూరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య వ్యవస్థను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేస్తున్నట్లు మండిపడ్డారు. అవుట్ సోర్స్, కాంట్రాక్ట్ పేరుతో ప్రభుత్వ వైద్య రంగానికి తూట్లు పొడుస్తూ ప్రైవేట్ వ్యక్తుల జేబులు నింపుతున్నట్లు దునుమాడారు. 104 సేవల నిర్వహణ గత ప్రభుత్వం అరబిందో సంస్థకు అప్పగించగా, కూటమి ప్రభుత్వం భవ్య సంస్థకు అప్పగించిందని తెలిపారు. భవ్య యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకుని ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు సిబ్బందికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వలేదని, సెలవులు పెట్టుకుంటే జీతాలలో కోత వేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. క్యాజువల్ సెలవులు లేకుండా చేసి, గతంలో ఉన్న వేతనాల కంటే తగ్గించి జీతాలు చెల్లించడం తీవ్రమైన అన్యాయమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న 104 ఉద్యోగులు

కార్మిక చట్టాల ప్రకారం అన్ని ప్రభుత్వ సెలవులు అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేల కంటే తక్కువ కాకుండా ఇవ్వాలన్నారు. పే స్లిప్పులు ఇవ్వకపోవడం, జీతాలు సక్రమంగా చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. గత యాజమాన్యం ఇప్పటివరకు ఫైనల్ సెటిల్‌మెంట్ చేయకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. భవ్య యాజమాన్యం కక్షసాధింపు చర్యలకు పాల్పడి కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తోందని విమర్శించారు. ఈ విధానాలు కొనసాగితే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఎన్నో ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లు తెచ్చి కార్పొరేట్ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నాయని ధ్వజమెత్తారు. లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు పోరాటాలు ఉధతం చేయాలని పిలుపునిచ్చారు.

104 కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని భవ్య యాజమాన్యంతో చర్చలు జరిపి త్రైపాక్షిక కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డీఆర్‌ఓ బి చిన్నఓబులేసుకు వినతిపత్రం అందించారు.

ధర్నాలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. రవి వర్మ, కోశాధికారి శ్రీధర్ రెడ్డి, నరేంద్ర, సుబ్బయ్య, శ్రీకాంతు, ఉదయ భాస్కరు, వెంకటేశ్వర్లు, వంశీ రెడ్డి, దేవకరుణ, కళ్యాణి, కళ్యాణ్‌కుమార్ తదితరులు నాయకత్వం వహించారు.

క్రిస్మస్‌కు సిద్ధం

క్రిస్మస్ పండుగకు ఒంగోలు నగరం సిద్ధమైంది. నగరంలోని పలు చోట్ల విద్యుత్ కాంతులతో ఏర్పాటుచేసిన క్రిస్మస్ చిహ్నాలు ప్రజలను అలరిస్తున్నాయి.



- ప్రజాశక్తి, ఒంగోలు ఫొటోగ్రాఫర్